## ఐదుగురు దోషులకు
# ఉరిశిక్ష

- దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసు
- 12 ఏళ్ల తర్వాత హైకోర్టు తుది తీర్పు
- దాడిలో 18 మంది మృతి, 131 మందికి గాయాలు



2లో..


అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
మంగళవారం 8, ఏప్రిల్ 2025 | సంపుటి :02 | సంచిక :52 | పేజీలు :06

## ఏసీబీకి చిక్కిన కమ్యూనిటీ కో–ఆర్డినేటర్



- రూ.10 వేలు తీసుకుంటూ పట్టుబడిన సురేష్
- జమ్మి కుంట ఐకేపీ ఆఫీస్‌లో ఘటన

6లో..



- శ్రీహరిపై దుమ్మెత్తిపోస్తున్న పల్లా, తాటికొండ ..
- రాజయ్య, రాజేశ్వర్‌రెడ్డిపై విరుచుకుపడుతున్న శ్రీహరి
- సవాళ్లు, ప్రతి సవాళ్లతో నేతల మధ్య మాటల యుద్ధం..

# ఢీ అంటే ఢీ
## కడియం వర్సెస్ ఆ ఇద్దరు

- ఇవాళ హన్మకొండలోని డీసీసీ భవన్‌లో కడియం మీడియా సమావేశం
- అంగుళం భూమి కూడా ఆక్రమించలేదంటూ వివరణ
- ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.. వాళ్ల ఇండ్లల్లో గులాం చేస్తా..
- నిరూపించలేకపోతే వాళ్ళు నా ఇంట్లో గులాంగా పని చేయాలి
- కుదరకపోతే చట్టపరపమైన చర్యలకు సిద్ధంగా ఉండాలంటూ హెచ్చరిక
- ఉమ్మ డి జిల్లాలో వేడెక్కిన రాజకీయం

2లో..

జనగామ జిల్లాలో రాజకీయం వేడెక్కింది. కాంగ్రెస్ నేత కడియం శ్రీహరికి బీఆర్ఎస్ నేతలు తాటికొండ రాజయ్య, పల్లా రాజేశ్వర్‌రెడ్డిల మధ్య మాటల యుద్ధం రోజురోజుకూ తీవ్రతరమవుతోంది. కడియం వర్సెస్ ఆ ఇద్దరు అన్నట్లుగా దుమ్మెత్తి పోసుకుంటూ కౌంటర్ల మీద కౌంటర్లు ఇచ్చుకుంటుండటంతో పొలిటికల్ హీట్ పెరిగిపోతోంది. తాజాగా.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాటికొండ రాజయ్య ఆరోపణలపై ఘాటుగా స్పందించారు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క అంగుళం భూమి కూడా కబ్జా చేయలేదని, దేవునూరు అటవీ భూమిని ఆక్రమించినట్టు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. నిరూపించకపోతే మాజీ ఎమ్మెల్యే రాజయ్యతోపాటు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన ఇంట్లో గులాంగిరీ చేయాలన్నారు. కాస్తంతైనా తెలంగాణ చీము, నెత్తురు ఉంటే ఈ సవాల్‌ను స్వీకరించండి.. లేదంటే బేష రతుగా క్షమాపణ చెప్పండి అంటూ ఫైర్ అయ్యారు. అయితే.. కడియం సవాల్‌ను ఆ ఇద్దరు నేతలు స్వీకరిస్తారో లేదో.. వేచిచూడాల్సిందే.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి





# ఒడిషా టూ వరంగల్

- నగరంలో గంజాయి దందా..
- ఆరుగురు అరెస్ట్.. నిందితుల్లో మైనర్
- నిందితుల నుంచి 180 గ్రాముల గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి

2లో..

# రికార్డులు సమర్పించాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగాలి
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

3లో..

పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలోని రికార్డు గదిలోకి అక్రమంగా ప్రవేశించి రికార్డులను పరిశీలించిన వ్యవహారం ఇద్దరు మున్సిపల్ ఉద్యోగుల మెడకు చుట్టుకుంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్ (ఆర్డీఎంఏ)కు సరెండర్ అయిన ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లపై తాజాగా సస్పెన్షన్ వేటుపడింది. పరకాల మున్సిపాలిటీ కార్యాలయానికి చెందిన జూనియర్ అసిస్టెంట్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ ను సస్పెన్షన్ చేస్తూ ఆర్డీఎంఏ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. కొద్ది రోజుల క్రితం హనుమ కొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలోని రికార్డు గదిలోకి ఓ మాజీ కౌన్సిలర్ తో కలిసి ఈ మున్సిపా లిటీకి చెందిన జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి అక్రమంగా ప్రవేశించటం, రికార్డు సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసును బెదిరించి రికార్డులను పరిశీలించటంపై 'అక్షరదర్బార్' పత్రికలో ఈనెల 1న 'మున్సిపాలిటీలో ఇంటి దొంగలు' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే.

– అక్షరదర్బార్, పరకాల

5లో..






# ఆ ఇద్దరు సస్పెన్షన్

జూనియర్ అసిస్టెంట్లను ఇద్దరిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు

ఇప్పటికే వీరిద్దరిని ఆర్డీఎంఏకు సరెండర్

- ఆర్డీఎంఏకు విచారణ నివేదిక.. కమిషనర్
- అక్రమంగా రికార్డు గదిలోకి ప్రవేశించిన ఫలితం
- 'అక్షరదర్బార్' కథనం ఎఫెక్ట్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



- శ్రీహరిపై దుమ్మెత్తిపోస్తున్న పల్లా, తాటికొండ ..
- రాజయ్య, రాజేశ్వర్‌రెడ్డిపై విరుచుకుపడుతున్న శ్రీహరి
- సవాళ్లు, ప్రతి సవాళ్లతో నేతల మధ్య మాటల యుద్ధం..
- ఇవాళ హన్మకొండలోని డీసీసీ భవన్‌లో కడియం మీడియా సమావేశం
- అంగుళం భూమి కూడా ఆక్రమించలేదంటూ వివరణ
- ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.. వాళ్ల ఇండ్లల్లో గులాం చేస్తా..
- నిరూపించలేకపోతే వాళ్ళు నా ఇంట్లో గులాంగా పని చేయాలి
- కుదరకపోతే చట్టపరపమైన చర్యలకు సిద్ధంగా ఉండాలంటూ హెచ్చరిక
- ఉమ్మడి జిల్లాలో వేడెక్కిన రాజకీయం

# ఢీ..

## కడియం వర్సెస్ ఆ ఇద్దరు



**అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి:**

జనగామ జిల్లాలో రాజకీయం వేడెక్కింది. కాంగ్రెస్ నేత కడియం శ్రీహరికి బీఆర్ఎస్ నేతలు తాటికొండ రాజయ్య, పల్లా రాజేశ్వర్‌రెడ్డిల మధ్య మాటల యుద్ధం రోజురోజుకూ తీవ్రతరమవుతోంది. కడియం వర్సెస్ ఆ ఇద్దరు అన్నట్లుగా దుమ్మెత్తి పోసుకుంటూ కౌంటర్ల మీద కౌంటర్లు ఇచ్చుకుంటుండటంతో పొలిటికల్ హీట్ పెరిగిపోతోంది. తాజాగా.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాటికొండ రాజయ్య ఆరోపణలపై ఘాటుగా స్పందించారు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క అంగుళం భూమి కూడా కబ్జా చేయలేదని, దేవునూరు అటవీ భూమిని ఆక్రమించినట్టు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. నిరూపించకపోతే మాజీ ఎమ్మెల్యే రాజయ్యతోపాటు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన ఇంట్లో గులాంగిరీ చేయాలన్నారు. కాస్తంతైనా తెలంగాణ చీము, నెత్తురు ఉంటే ఈ సవాల్‌ను స్వీకరించండి.. లేదంటే బేషరతుగా క్షమాపణ చెప్పండి అంటూ ఫైర్ అయ్యారు. అయితే.. కడియం సవాల్‌ను ఆ ఇద్దరు నేతలు స్వీకరిస్తారో లేదో.. వేచిచూడాల్సిందే.

### ఆధారాలు ఉంటే చూపండి..

బీఆర్ఎస్ పార్టీ దినపత్రిక, టీవీ ఛానల్ ఆధారాలు లేకుండా అసత్యాలు ప్రచారం చేస్తోందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు. దేవనూరు అటవీ భూములను తన కుటుంబ సభ్యులు కబ్జా చేశారని తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నారని, రైతుల పట్టా భూములను కాపాడాలని ప్రయత్నాలు చేస్తుంటే, తనపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నిరాధార వార్తలపై వివరణ ఇవ్వాలంటే సిగ్గనిపిస్తోందని, ఆధారాలు ఉంటే ప్రజల ముందు పెట్టాలని సవాల్ విసిరారు. హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజయ్య సాక్ష్యాలు, ఆధారాలతో నిరూపిస్తే వాళ్ళ ఇళ్లల్లో గులాంగా పని చేస్తా, నిరూపించలేకపోతే వాళ్ళు నా ఇంట్లో గులాంగా పని చేయాలన్నారు. వరంగల్ జిల్లాలో తాను పెద్ద లీడర్ కాబట్టే టార్గెట్ చేస్తున్నారని, మంత్రిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా సుదీర్ఘంగా పనిచేసిన సీనియర్ లీడర్‌గా తనను టార్గెట్ చేయడం సహజమన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసినందుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తాను తీసుకుపోయే చట్టపరమైన చర్యలకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాటికొండ రాజయ్య సిద్ధంగా ఉండాలన్నారు. ఉప ఎన్నికలు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు.

### బొచ్చు కుక్క.. గుంట నక్క..

పల్లా రాజేశ్వర్‌రెడ్డి కేసీఆర్ చుట్టూ బొచ్చు కుక్కలా తిరిగి అధికారాన్ని అడ్డంపెట్టుకొని అక్రమంగా వందల కోట్ల ఆస్తులు సంపాదించాడు. ఇప్పుడు అహంకారంతో, పైసల బలుపుతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. బీఆర్ఎస్‌ను భ్రష్టు పట్టించింది పల్లా రాజేశ్వర్‌రెడ్డే అని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇటీవల హాట్ కామెంట్స్ చేశారు. కాగా కడియం వ్యాఖ్యలపై జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గట్టిగానా కౌంటరిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ దయతో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓ గుంట నక్క.. తనను బొచ్చు కుక్క అని విమర్శిస్తోందని అన్నారు. అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటా.. కానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంట నక్కను మాత్రం కాను అంటూ సెటైర్ వేశారు. అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడంలో, ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా ఉండి పోరాడతానని పేర్కొన్నారు. మరోపక్క.. స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఎమ్మెల్యే శ్రీహరిపై విమర్శలు ఎక్కుపెట్టారు. హనుమకొండ జిల్లాలో ఉన్న ఏకైక అటవీ సంపద దేవనూరు భూములను కడియం శ్రీహరి కుటుంబ సభ్యులు కబ్జా చేశారని బాంబ్ పేల్చారు. రైతుల పేరుతో ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు అన్యాయంగా అడవిలోకి చొరబడి అటవీ సంపదను నాశనం చేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. ఈక్రమంలోనే ఇవాళ కడియం శ్రీహరి మీడియా సమావేశం నిర్వహించడం హాట్‌టాపిక్‌గా మారింది.

# ఒడిషా టు వరంగల్

- నగరంలో గంజాయి దందా..
- ఆరుగురు అరెస్ట్.. నిందితుల్లో మైనర్
- నిందితుల నుంచి 180 గ్రాముల గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి




అక్షరదర్బార్, హనుమకొండ : గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు సేవించిన మైనర్ బాలుడితో సహా మరో ఆరుగురిని హన్మకొండ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వీరి నుండి సుమారు 180 గ్రాముల గంజాయితోపాటు సెల్‌ఫోన్, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితులు భూపాలపల్లి జిల్లాకు చెందిన మోతే మణికంఠ, కోటగిరి రోహిత్ ద్విచక్ర వాహనంపై ఒడిషాకు వెళ్లి గ్రామానికి అక్కడ నాగరాజు అనే వ్యక్తి వద్ద ఆర కిలో గంజాయి కొనుగోలు చేశారు. కోనుగొలు చేసిన గంజయిలో రోహిత్ కొంత మొత్తాన్ని తీసుకున్నాడు. మిగితా గంజయిని మరో నిందితుడు మోతే మణికంఠ నిన్నటి రోజున విక్రయించేందుకు హనుమకొండకు రావడంతో పోలీసులకు అందిన సమచారం అందింది. ఈమేరకు మోతే మణికంఠను హన్మకొండ పోలీసులు అదుపులో తీసుకొని బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో గంజాయిని గుర్తించి నిందితుడిని అరెస్ట్ చేశారు. విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం గంజాయి విక్రయించిన మరో నిందితుడు రోహిత్‌తోపాటు గంజాయిని కొనుగోలు చేసిన మైనర్ బాలుడితోపాటు మేకల అవినాష్, శనిగరపు అభిలాష్, కాంతాల రాజిరెడ్డి, ఓదెల అరుణ్‌లను అరెస్టు చేశారు. మరో ఇద్దరు నిందితులు ఒడిషాకు చెందిన నాగరాజుతో పాటు, వడ్డెపల్లి ప్రాంతానికి చెందిన తాళ్ళపెల్లి చిన్ను ప్రస్తుతం పరారీలో వున్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, ఎస్సై పరుశురాములు, ఆడ్మిన్ ఆశోక్‌కుమార్, కానిస్టెబుల్ అనిల్, సతీష్, కిరణ్‌ను ఏసీపీ అభినందించారు.

# ఐదుగురు దోషులకు ఉరిశిక్ష

- దిల్ సుఖ్ నగర్ జంట పేలుళ్ల కేసు
- 12 ఏళ్ల తర్వాత హైకోర్టు తుది తీర్పు
- దాడిలో 18 మంది మృతి, 131 మందికి గాయాలు

అక్షరదర్బార్, హైదరాబాద్: దిల్సుఖ్నగర్ పేలుళ్ల కేసులో ఐదుగురు దోషులకు హైకోర్టు ఉరిశిక్షను ఖరారు చేసింది. బాంబు పేలుళ్ల కేసులో దోషుల పిటిషన్ను న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ఐదుగురు నిందితులకు 2016లో ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్షను విధించగా, ఎన్ఐఏ కోర్టు తీర్పును రద్దు చేయాలని వారంతా హైకోర్టుకు అప్పీల్ కు వెళ్లగా, హైకోర్టు తిరస్కరించింది. ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు తీర్పును హైకోర్టు సమర్ధించింది.

### అసలేం జరిగింది..

2013 ఫిబ్రవరి 21వ తేదీన మొదటి పేలుడు రాత్రి 7 గంటల సమయంలో మలక్పేట పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే దిల్సుఖ్నగర్లోని 107 నంబరు గల బస్టాప్ వద్ద జరిగింది. మరికొద్ది క్షణాల వ్యవధిలో కోణార్క్ థియేటర్ సమీపంలోని ఏ–1 మిర్చి సెంటర్ వద్ద రెండో పేలుడు సంభవించింది. ఈ పేలుళ్ల దాటికి మొత్తం 18 మంది మృత్యువాతపడగా, 131 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో మహిళ, ఆమె గర్భంలో ఉన్న శిశువుకు కూడా గాయాలయ్యాయి. ఈ పేలుడుపై సరూర్నగర్ పోలీసులు కేసు నమోదు చేసి, అప్పట్లో దర్యాప్తు ప్రారంభించారు.



ధ్వంసమైన అరటితోటను పరిశీలిస్తున్న వెంకటేశ్ గౌడ్

# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్**

అక్షర దర్బార్, చిట్యాల : సోమవారం రాత్రి తీవ్ర స్థాయిలో వీచిన ఈదురుగాలులతో చిట్యాల మండలం లోని రామచంద్రపురం, నైన్ పాక గ్రామాల్లో అరటి తోట ,బొప్పాయి, వరి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో నష్టపోయిన పంటలను పరిశీలిం చిన అనంతరం బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసి రైతులకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని, లేదంటే రైతులు నష్టపోయి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పంట నష్టపో యిన రైతులకు ఎకరానికి రూ.5 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేంసారపు ప్రభాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంద భాస్కర్

# పేదలపై భారం మోపిన మోడీ సర్కార్

**- సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్**

అక్షర దర్బార్, కేసముద్రం : పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజలపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారం మోపిందని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ...అధిక ధరలను నియంత్రిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు ధరలను పెంచి పేద ప్రజలపై అధిక భారం మోపుతుందన్నారు. పేద ప్రజల కోసమే ఉజ్వల పథకం ప్రారంభించామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం నేడు ఉజ్వల పథకం వినియో దారులను కూడా వదిలిపెట్టలేదని,వారిపై కూడా భారం మోపడం బాధాకరమన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాసు సాయిచ రణ్, ఎస్.కె మౌలానా,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధనవంతులు తినే బియ్యాన్ని
# పేద వాళ్లకు ఇస్తున్నాం

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
- **భూపాలపల్లిలో సన్నబియ్యం పంపిణీ**
- **లంబాడా సామాజిక వర్గానికి చెందిన నిరుపేద ఇంట్లో ఎమ్మెల్యే సహఫంక్తి భోజనం**



అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ధన వంతులు తినే బియ్యమే పేదవాళ్ళు తినాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు భూపాలపల్లి శాసనస భ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళ వారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీలో లంబాడా సామాజిక వర్గానికి చెందిన భానోతు మౌనిక కిషన్ నాయక్ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భోజనం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అద్దె ఇంట్లో నివసిస్తూ ఆటో, కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉగాదిన ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేదవారికి ఎంతో మేలు కలుగు తుందని తెలిపారు. సన్నబియ్యంతో భోజనం సంతృ ప్తిని ఇచ్చిందని తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో పేద వారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని ఎమ్మెల్యే అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు మౌనిక. కిషన్ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వ హిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ తోనే సుస్థిరమైన పాలన

**బీజేపీ నేత బొమ్మనపల్లి నాగరాజు**

అక్షర దర్బార్,మరిపెడ : దేశంలో సుస్థిరమైన పాలన బీజేపీ తోనే సాధ్యమని ఆ పార్టీ జిల్లా నాయకులు బొమ్మనల్లి నాగరాజు అన్నారు. డోర్నకల్ నియోజక వర్గ కేంద్రమైన మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ కార్యకర్తల సమవేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ నేతృత్వంలోని యుపీఏ ప్రభుత్వం లో అనేక కుంభకోణాలు వెలుగు చూశాయని, వేలాది కోట్ల ప్రజాధనం దోపిడీకి గురి అయిందన్నారు. గత దశాబ్దకాలంగా ప్రధాని మోదీ సారధ్యంలోని బీజేపీ అభివృద్ధి మినహా అవినీతికి తావులేని పాలన అందిస్తుంద న్నారు. తెలంగాణ రాష్ట్రంలోనూ కాషాయ జెండా అధికా రంలోకి రానుందని తెలిపారు. కార్యక్రమంలో గంగాధర జనార్దన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల నిర్మాణాలు చురుగ్గా సాగాలి

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలన**

**హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య**



అక్షరదర్బార్, హనుమకొండ: ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు చురుగ్గా సాగేలా చూసుకోవాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం పెంబర్తి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలిం చారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. నిర్మాణ పనులకు సంబంధించి దశల వారీగా లబ్ధిదారులకు చెల్లింపులు అవుతాయన్నారు. కనుక నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన ఇండ్లకు సంబంధించి బిల్లుల చెల్లిం పునకు రికార్డులు సమర్పించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఇంచార్జి ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# వయస్సులో సడలింపు కల్పించాలి

**వికలాంగుల సంఘం నాయకుడు పుల్ల మల్లయ్య**



అక్షర దర్బార్, చిట్యాల : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపె ట్టిన రాజీవ్ యువ వికాస పథకం లో దివ్యాంగులకు ఐదు సంవత్సరాల కాలా పరిమితిని సడలించి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించా లని దివ్యాంగుల నాయకుడు కులమల్లై డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన చిట్యాల మండల కేంద్రంలో మా ట్లాడుతూ పథకానికి దర ఖాస్తులు చేసుకోవడానికి 55 సం వత్సరాల వరకు లిమిట్ పెట్టారు. కానీ శారీరకంగా మా నసికంగా అవయవాలు సక్రమంగా పనిచేయక నానా ఇ బ్బందులు పడుతున్న దివ్యాంగుల పరిస్థితి మరిచిపోయార ని ఆయన వాపోయారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ది వ్యాంగులకు 60 సంవత్సరాల వయస్సు వరకు దరఖా స్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

# కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ



అక్షర దర్బార్, పరకాల : కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకులు తీసుకున్న ప్రతిగీతా కార్మికుడు ఉపయోగించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ కోరారు. మంగళవారం పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో బీసీ వెల్ఫేర్, ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం, కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారులు డిడి డైరెక్టర్ రామ్ రెడ్డి, రవి కుమార్, అందే రవి, రజిని కాంత్, భానుచం దర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు మోడెం రాజేందర్ గౌడ్, గట్టు శ్రీధర్ గౌడ్, కారంగుల రవి గౌడ్, ట్రైనర్లు గునిగంటి బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

**మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి**



అక్షర దర్బార్, పరకాల : ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ పరకాల మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసుధన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి అధ్యక్ష తన సమన్వయ కమిటీ సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని సభను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.




# లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడి చదవాలి

**మంగు రాజయ్య, ఇంపాక్ట్**

అక్షర దర్బార్, మరిపెడ: గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని విద్యాభ్యాసం కొనసాగించాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు (ఇంపాక్ట్) మంగు రాజయ్య కోరారు. మంగళ వారం మున్సిపల్ కేంద్రంలోని టీ ఎస్ మోడల్ స్కూల్ లో ఆయన విద్యార్థులకు పలు సలహాలు సూచనలు చేశారు. దేశంలోని విద్యార్థుల జీవితాలను టీవీలు, మొబైల్, అశ్లీల సాహిత్యం భవిష్యత్ దెబ్బ తీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి బ్రాహ్మ ముహూర్తంలో నిద్ర లేచి శారీరక వ్యాయామం తో తమ దైనందిన జీవితంలో అలవాటు చేసుకుని క్రమ శిక్షణ, సమయ పాలన అలవర్చు కోవాలని తెలిపారు. ఆయన వెంట కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# హనుమాన్ స్వాములకు అన్నప్రసాదం

**ప్రారంభించిన ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు**

అక్షర దర్బార్, పరకాల : మల్లక్కపేట స్వామి ఆలయంలో మంగళవారం రోజు నుండి హనుమాన్ దీక్ష చేపట్టిన భక్తులకు పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్న ప్రసాదక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దేవాలయ కమిటీ ఛైర్మన్ అంభీరు మహేందర్ ను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు జగన్నాథాచార్యులు, హనుమాన్ దీక్ష పరులు, భక్తులు పాల్గొన్నారు.

# పాఠశాలకు గేటు బహూకరణ

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని గుడిబండ తండా ప్రాథమిక పాఠశాలకు దాత చేయూత అందించాడు. మండలంలోని గుడిబండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని పటేల్ గూడెంకు చెందిన నల్ల ఎల్లారెడ్డి పాఠశాలకు రూ.25 వేల విలువచేసే ప్రధాన ద్వారం ఇనుప గేటును అందించారు. మంగళవారం పాఠశాల ప్రధాన ద్వారం ఎదుట గేటును బిగించారు. గేటు లేకపోవడంతో ఆకతాయిలు పాఠశాల లోపలికి వచ్చేవారని, మంచి మనసుతో ఎల్లారెడ్డి గేటు అందించడంతో పాఠశాలకు రక్షణ ఏర్పడిందని హెచ్ఎం రావుల బుచ్చయ్య తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజమణి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, వీఓ అహల్య, ఉపాధ్యాయుడు వినీల్ పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి రావొద్దు

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

అక్షర దర్బార్, నర్సంపేట : వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులు ఆదేశించారు. మంగళ వారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోకవర్గంలోని ఆర్ డబ్ల్యూ ఎస్ ,మున్సిపల్, ఎంపీడీఓలతో అధికారులతో నీటి ఎద్దడి నివారణ చర్యలపై సమీక్షా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న అమృత్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో నర్సంపేట, నెక్కొండ మార్కెట్ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్,హరీశ్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ డీఈలు దేవేందర్ రెడ్డి,అజహర్,పబ్లిక్ హెల్త్ డీఈ రవీంద్రనాథ్,అన్ని మండలాల, ఎంపీడీవోలు,ఏఈలు పాల్గొన్నారు.



# 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్..

- ఈనెల 10 నుంచి స్లాట్ బుకింగ్
- ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు



అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళతరం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తోంది. ఇందులో భాగంగానే డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి తీసుకురాబోతోంది. రాష్ట్రంలో 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా మొదటి దశలో ప్రయోగాత్మకంగా 22 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈనెల 10వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తీసుకురాబోతున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు.

**అత్యవసర సందర్భాలలో..**

హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్‌నగర్, రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్‌నగర్, చంపాపేట్, పెద్దపల్లి జిల్లా రామగుండం, ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం (R.O), మేడ్చల్ (R.O), మహబూబ్‌నగర్ (R.O), జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ గ్రామీణం, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్‌కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి తాము శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో ప్రతి రోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారని, నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్ధతిలో ఆ దస్తావేజులు స్వీకరిస్తారని మంత్రి పొంగులేటి తెలిపారు

# విజయ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శ్రీ దామేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు.**

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకుడు,దామర మండలం ల్యాదేళ్ళ గ్రామ ముద్దు బిడ్డ డా .పెసరు విజయ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ శ్రీ దామేశ్వర ఆలయంలో స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, దామెర సర్పంచ్ గురిజాల శ్రీరామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పావుడాల మధుకర్, బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టె రమేష్, గండు ముఖేష్, గడ్డం కార్తీక్, నియోజకవర్గ కో కన్వీనర్ మదారపు రతన్ కుమార్, ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# మాజీ కౌన్సిలర్ నల్లెల అనిల్ కు పితృవియోగం

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ 7వ వార్డు మాజీ కౌన్సిలర్, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నల్లెల్ల అనిల్ కుమార్ తండ్రి ఐలయ్య మంగళవారం అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పసుల రమేష్, ఏకు రాజు, వార్డు అధ్యక్షులు లడే శ్రీకాంత్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# ఈదురు గాలులతో వరి, అరటి పంటలు ధ్వంసం

అక్షర దర్బార్ చిట్యాల : చిట్యాల మండలంలో సోమవారం రాత్రి వీచిన గాలి దుమారానికి రామచంద్రాపూర్ నైన్ పాక గ్రామాలలో పలువురు రైతులకు చెందిన అరటి, వరి పంటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అధిక పెట్టుబడులను పెట్టి ఆరుకాలం కష్టం చేసి కాపాడుకున్న పంటలు చేతికి అంది వచ్చే సమయంలో నేల పాలయ్యాయని పలువురు రైతులు కన్నీటిపర్యంతమయ్యారు అధికారులు స్పందించి పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.





# రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- రేపటి నుంచి మూడు రోజుల పాటు పంట నష్టం పరిశీలన
- ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ

అక్షరదర్బార్, మంగపేట: మంగపేట మండలం నరసింహసాగర్, మోట్లగూడెం, మల్లూరు, గ్రామాల్లో సోమవారం కురిసిన వర్షం వల్ల నేలపాలైన వరి పంటతో పాటు ఇతర పంటలకు జరిగిన నష్టాన్ని మంగళవారం ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ స్థానిక తాసిల్దార్ తో పాటు, ఎంపీడీవో భద్ర నాయక్, ఎఓ చేరాలు, ఎంపీఓ మమతాతో కలిసి పరిశీలించారు. పంట నష్టాలను రేపటి నుంచి మూడు రోజులపాటు వివిధ శాఖల అధికారులతో ఏర్పడే ప్రత్యేక బృందాలు పరిశీలిస్తాయని చెప్పారు. ప్రభుత్వం నుంచి బాధిత రైతులకు నష్టపరిహారం వచ్చేలా చొరవ చూపుతామని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం రైతంగానికి పంట నష్ట పరిహారం తప్పకుండ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫాం నర్సరీలను తనిఖీ చేసిన జంగా..

అక్షరదర్బార్, యాదాద్రి భువనగిరి : యాదాద్రి భూవనగిరి జిల్లాలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పర్యటించారు. ఆయిల్ ఫాం నర్సరీలను తనిఖీ చేశారు. జిల్లాలోని పాలడుగు నర్సరీని మంగళవారం ఆయిల్ ఫెడ్ అధకారులతో కలిసి సందర్శించారు. నర్సరీలోని మొక్కలను పరిశీంచారు. ఎండకాలం తీవ్రమౌతున్న కారణంగా మొక్కలకు సకాలం తగినంత నీరు అందించాలని, నిరంతరం ఆయిల్ పాం మొక్కల ఎదుగుదలకు తగు జాగ్రత్త తీసుకోవాలని నర్సరీ ఇన్చార్జీకి సూచించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫాం సాగు విస్తరణ పెంచడానికి ఏరియా ఫీల్డ్ ఆఫీసర్స్ కష్టపడి పని చేయాలన్నారు.

# ఆ ఇద్దరు సస్పెన్షన్

- జూనియర్ అసిస్టెంట్లను ఇద్దరిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు
- ఇప్పటికే వీరిద్దరిని ఆర్డీఎంఏకు సరెండర్
- ఆర్డీఎంఏకు విచారణ నివేదిక... కమిషనర్
- అక్రమంగా రికార్డు గదిలోకి ప్రవేశించిన ఫలితం
- 'అక్షరదర్బార్' కథనం ఎఫెక్ట్



అక్షరదర్బార్, పరకాల
పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలోని రికార్డు గదిలోకి అక్రమంగా ప్రవేశించి రికార్డులను పరిశీలించిన వ్యవహారం ఇద్దరు మున్సిపల్ ఉద్యోగుల మెడకు చుట్టుకుంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్ (ఆర్డీఎంఏ)కు సరెండర్ అయిన ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లపై తాజాగా సస్పెన్షన్ వేటుపడింది. పరకాల మున్సిపాలిటీ కార్యాలయానికి చెందిన జూనియర్ అసిస్టెంట్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ ను సస్పెన్షన్ చేస్తూ ఆర్డీఎంఏ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. కొద్ది రోజుల క్రితం హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలోని రికార్డు గదిలోకి ఓ మాజీ కౌన్సిలర్ తో కలిసి ఈ మున్సిపాలిటీకి చెందిన జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి అక్రమంగా ప్రవేశించటం, రికార్డు సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసును బెదిరించి రికార్డులను పరిశీలించటంపై 'అక్షరదర్బార్' పత్రికలో ఈనెల 1న 'మున్సిపాలిటీలో ఇంటి దొంగలు' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన పరకాల మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేష్ తమ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ కు మొదట షోకాజు నోటీసులను జారీచేసి తర్వాత వీరిద్దరిని ఆర్డీఎంఏకు సరెండర్ చేశారు. అంతేకాదు ఒక మాజీ కౌన్సిలర్ తో కలిసి జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి మున్సిపాలిటీ కార్యాలయంలోని రికార్డ్ గదిలోకి అక్రమంగా ప్రవేశించటం, వీరికి రికార్డు సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రికార్డుల పరిశీలనకు అవకాశం ఇవ్వటాన్ని మున్సిపల్ శాఖ అధికారులు తప్పుపట్టారు.

## - విచారణ నివేదికతో...



- కార్యాలయంలోని దస్త్రాలు మాయం
- ఇప్పటికే ఇద్దరిపై శాఖపరమైన చర్యలు
- మాజీ కౌన్సిలర్‌పై క్రిమినల్ కేసుకు రంగం సిద్ధం
- పరకాల పురపాలికలో సిబ్బంది ఇష్టారాజ్యం
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

పురపాలక సంఘం పరకాల

మున్సిపాలిటీలో
ఇంటి దొంగలు !

దర్బార్
01 Apr 2025 - Page 4
https://www.aksharadarbar.com/epaper/clip/12742

ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు నిర్ణయించిన మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేష్ విచారణ అధికారులుగా తమ మున్సిపాలిటీలోని అసిస్టెంట్ ఇంజనీర్, ఓ వార్డు ఆఫీసర్ ను నియమించారు. ఓ మాజీ కౌన్సిలర్ తో కలిసి జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి అక్రమంగా కార్యాలయంలోని రికార్డు గదిలోకి ప్రవేశించటం, వీరికి మరో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ సహకరించారనే ఆరోపణలపై విచారణ అధికారులు సమగ్ర విచారణ జరిపి నివేదికను కమిషనర్ వెంకటేష్ కు అందజేసినట్లు తెలిసింది. ఈ నివేదికను ఆర్డీఎంఏకు పంపినట్లు కమిషనర్ వెంకటేష్ 'అక్షరదర్బార్' కు మంగళవారం చెప్పారు. నివేదికను పరిశీలించిన ఆర్డీఎంఏ అక్రమంగా రికార్డు గదిలోకి ప్రవేశించి రికార్డులను పరిశీలించిన వ్యవహారంలో బాధ్యులైన ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ ను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంగళవారం వెలుగులోకి వచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకున్న పరకాల మున్సిపాలిటీలోని ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటుపడటం కలకలం రేపింది. అయితే విచారణ నివేదికను ఆర్డీఎంఏకు పంపినట్లు కమిషనర్ వెల్లడించిన దరిమిలా రికార్డు గదిలోకి అనుమతి లేకుండా ప్రవేశించిన మాజీ కౌన్సిలర్ పై చర్యలేమైనా ఉండేనా అనేది స్థానికంగా చర్చనీయమైంది.



# ఘనంగా సీత్లా భవాని పండుగ

## అందుకుతండాలో వైభవంగా వేడుకలు

## - హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్



అక్షర దర్బార్, చిట్యాల : భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం అందుకుతండాలో లంబాడా, గిరి జనులు జరుపుకునే సీత్లా భవాని పండుగ వేడుకలు మంగళవారం గ్రామ పొలిమేరలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ పండుగ వేడుకలకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన లంబాడా కులస్తులు డప్పు చప్పుళ్లు, మహిళలు సంప్రదాయ నృత్యాలతో ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావుకు స్వాగతం పలికారు. సీత్లా భవాని దేవాలయం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. సీత్లా భవాని పండుగను ప్రతి ఏటా లంబాడా, బంజార కులస్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. భవాని మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పశువులు ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే వేడుకున్నాడు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని లంబాడా కులస్తులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు

# మాభూమి రథయాత్రను విజయవంతం చేద్దాం..

## డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్

అక్షర దర్బార్ చిట్యాల : భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ బీసీ,ఎస్సీ,ఎస్టీ రాజ్యాధికార సాధన జాక్ అండ్ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర ను ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున పదివేల కార్లతో అదిలాబాదులో జరగబోయే సభకు భూపాలపల్లి జిల్లా నుండి బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజ్, చిట్యాల మండల అధ్యక్షులు పర్లపల్లి కుమార్, ఉపాధ్యక్షుడు పుల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి, నేరెళ్ల రమేష్, కార్యదర్శి మట్టే వాడ కుమార్, నవాబ్ పేట గ్రామ అధ్యక్షులు చిలుముల శశి కుమార్,గ్రామ ఉపాధ్యక్షుడు కృష్ణ మరియు బొడ్డు పాల్ చరణ్ పాల్గొన్నారు.



మంగళవారం
08.04.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# 4 కేసులు 9 మంది నిందితులు




- ఆన్ లైన్ బెట్టింగ్ లపై ఉక్కుపాదం
- తల్లిదండ్రులు పిల్లలపై నిఘా పెట్టాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హన్మకొండ : ఎవరైనా క్రికెట్, ఇతరత్రా బెట్టింగ్‌లకు పాల్పడినా, ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. ఇటీవల రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఐపీఎల్ సీజన్ దృష్టిలో వుంచుకొని తల్లిదండ్రులు సైతం పిల్లలపై నిఘా పెట్టాలన్నారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో సీజన్ ప్రారంభమయ్యే నాటి నుండి ఇప్పటి వరకు మొత్తం నాలుగు కేసుల్లో తొమ్మిడి మందిని అరెస్టు చేయడంతో వీరి బ్యాంక్ ఖాతాల్లో సూమారు 42 లక్షల 68 వేల మూడు వందల రూపాయల వరకు లావా దేవీలు జరిగినట్లుగా గుర్తించామన్నారు. కాకినాడకు చెందిన వీరమణికుమార్‌ను అరెస్టు చేశామన్నారు. ఈ నిందితుడి బ్యాంక్ ఖాతాల్లో సుమారు మూడున్నర కోట్ల రూపాయల సంబంధించిన లావాదేవీలు జరిగినట్లుగా తేలిందన్నారు. బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసు కమిషనర్ కోరారు.



## మెడికేర్ లో రక్తదాన శిబిరం



అక్షరదర్బార్, వరంగల్: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వరంగల్ హంటర్ రోడ్డులోని మెడికేర్ దవాఖానలో ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దవాఖాన డైరెక్టర్ బిషప్ చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అశ్రితరావు, వైద్యులు విశ్వ మరికొందరు డాక్టర్లు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం రక్తదానం శిబిరం నిర్వహించగా పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైద్యులు పుష్ప, సిబ్బంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన కమ్యూనిటీ కోఆర్డినేటర్

- రూ.10 వేలు తీసుకుంటూ పట్టుబడిన సురేష్
- జమ్మికుంట ఐకేపీ ఆఫీస్ లో ఘటన

అక్షరదర్బార్, కరీంనగర్: కరీంనగర్ జిల్లా జమ్మికుంట ఐకేపీ ఆఫీస్‌లో ఏసీబీ రైడ్స్ కలకలం రేపాయి. లంచం తీసుకుంటూ కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఏసీబీకి చిట్టాడు. వీవోఏగా విధులు నిర్వహిస్తున్న స్వప్న తనకు రావలసిన రూ. 60 వేల జీతం ఇప్పించాలని కోఆర్డినేటర్ సురేష్‌ను కోరారు. 20 వేలు లంచం ఇవ్వాలని సురేష్ డిమాండ్ చేయగా బాధితురాలు ఏసీబీని ఆశ్రయించారు. ఈ క్రమంలో బాధితురాలు దగ్గర రూ. 10 వేలు లంచం తీసుకుంటూ సురేష్ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ ఆఫీసర్లకు పట్టుబడ్డాడు.



## హనుమకొండలో ఆర్టీసీ బస్సు బోల్తా..

- 15 మంది ప్రయాణికులకు గాయాలు
- క్షతగాత్రులకు ఎంజీఎంలో చికిత్స

అక్షరదర్బార్, హనుమకొండ : హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం చింతగట్టు రింగ్ రోడ్డు బ్రిడ్జి వద్ద మంగళవారం ఉదయం ఆర్టీసీ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 15 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఒంగోలు నుంచి ఆదిలాబాద్ వెళ్లే లహరి బస్సుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా



స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

## జీవో నెంబర్ 21 వెంటనే రద్దు చేయాలి

- ప్రభుత హామీ మేరకు పర్మినెంట్ చేయాలి
- కేయూలో ఒప్పంద అధ్యాపకుల ధర్నా

అక్షరదర్బార్, వరంగల్: రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1270 మంది ఒప్పంద అధ్యాపకులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని అధ్యాపకులు డిమాండ్ చేశారు. ఏప్రిల్ 4న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21 వెంటనే రద్దుచేసి తమకు న్యాయం చేయాలని మంగళవారం తరగతులను బహిష్కరించి కాకతీయ విశ్వవిద్యాలయం ప్రధాన పరిపాలన భవనం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ కర్ణాకర్ రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ.. ఒప్పంద అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని గతంలో అనేకసార్లు గత ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చినా ఫలితంలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ సాధు రాజేష్, డాక్టర్ సతీష్, డాక్టర్ వీణ, డాక్టర్ ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.



## సత్యవతి కంటనీరు

* మాజీ సర్పంచ్ ఆత్మహత్యపై విచారం
* కుటుంబ సభ్యులకు పరామర్శ

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కంటనీరు పెట్టుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ భౌతికాయానికి నివాళులర్పించి భావోద్వేగానికి గురయ్యారు. కురవి మండలం కాకులబోడు తండాలో మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ ఈరోజు ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కిషన్ నాయక్ మృతదేహాన్ని చూసి సత్యవతి రాథోడ్ కన్నీటి పర్యంతమయ్యారు. పనులు చేసి డబ్బులు లేక మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాధకరం అన్నారు. సర్పంచ్‌గా 7.50 లక్షల అప్పుచేసి గ్రామ అభివృద్ధి పనులు చేయగా అందుకు సంబంధించిన బిల్లు పెండింగ్‌లో పెట్టడంతో ఆర్థిక ఇబ్బందులతో బలవన్మరణానికి పాల్పడ్డారని తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## 11న మెగా జాబ్ మేళా..

- విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాలు
- సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం

అక్షరదర్బార్, వరంగల్ : ఈనెల 11వ తేదీన వరంగల్ నగరంలోని సీకే నాయుడు కన్వెన్షన్ హాల్‌లో జరిగే జాబ్ మేళాకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 11న ఉదయం 9:30 గంటల నుండి జరిగే మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై నిర్వాహకులు, జిల్లా అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో వరంగల్ జిల్లా యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించాలనే ముఖ్య ఉద్యేశ్యంతో టాస్క్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. 60కుపైగా మల్టీ నేషనల్ కంపెనీలు పాల్గొని వేలాది ఉద్యోగాలు కల్పించనున్న నేపథ్యంలో మెప్మా, డీఆర్డీఓ, జిల్లా సంక్షేమ, యువజన శాఖలు, ఉపాధి కల్పన తదితర సంబంధిత శాఖల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారికి వేసవి దృష్ట్యా భోజనం, మంచి నీటి సౌకర్యం, అంబులెన్స్, ఆరోగ్య శిబిరం, నిరంతారాయ విద్యుత్తు, అగ్నిమాపక యంత్రాలు, పారిశుద్ధ్య నిర్వహణ, పోలీస్ బందోబస్తు, ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.



Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915